క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

20-11-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 241

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



రేషన్ కార్డు లేకపోయినా

రూ.5 లక్షల బీమా..



- సిద్దిపేటలో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతి అర్హత గల కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా
- దరఖాస్తుకు రేషన్ కార్డు తప్పనిసరి కాదని ప్రభుత్వం వెల్లడి
- డిసెంబర్ 18 వరకు పంచాయతీలు, వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు
- చేనేత కార్మికులు, మత్స్యకారుల బీమా పరిహారం రూ.5 లక్షలకు పెంపు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అధికారికంగా ప్రారంభమైంది. సిద్దిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ పథకం కింద అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుంది.

లబ్ధిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు; పూర్తి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. కుటుంబంలో సంపాదించే ఏకైక వ్యక్తి లేదా ప్రధాన పోషకుడు అకాల మరణం చెందితే, ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక పరిహారం అందుతుంది. ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించే వ్యక్తులు ఉన్నట్లయితే, ఎవరి పేరిట పాలసీ తీసుకోవాలో కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.

అర్హతలు మరియు నిబంధనలు:ఈ పథకానికి 18 నుంచి 59 ఏళ్ల లోపు వయసున్న వారు అర్హులు (19 నవంబర్ 1967 నుంచి 18 నవంబర్ 2008 మధ్య జన్మించిన వారు).

2లో

మార్చిలోనే జగన్ పాదయాత్ర!

మనసు మార్చుకున్న వైయస్సార్ కాంగ్రెస్ అధినేత

కేసులు, అరెస్టుల భయంతోనే..

ప్రజల మధ్య ఉంటే సానుభూతి వర్కౌట్



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : వైయస్ జగన్ పాదయాత్ర చేస్తారా? అయితే ఎప్పుడు చేస్తారు? వచ్చే ఏడాది ద్వితీయార్థంలో చేస్తారా? లేకుంటే మార్చిలో చేస్తారా? పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి తదుపరి కార్యాచరణ పై ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.


3లో

పుస్తకం చుట్టూ కాంగ్రెస్ రాజకీయం!

సోనియా ఆత్మకథ తో పుంజుకోవాలని చూస్తున్న హస్తం

దేశవ్యాప్తంగా ప్రమోషన్స్

సరికాదంటున్న విశ్లేషకులు



క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: ఒకే ఒక్క పుస్తకంతో దేశ రాజకీయాన్ని ఈదేయాలనుకుంటోంది కాంగ్రెస్. కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ ఆత్మకథ 'బి లాగింగ్ ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని రాజకీయ అస్త్రంగా మార్చేందుకు కాంగ్రెస్ యంత్రాంగం తపన పడుతోంది. ఓవైపు సోనియా గాంధీ ఇన్స్టాగ్రామ్ లో అడుగుపెట్టి మరి తన పుస్తకాన్ని ప్రమోట్ చేస్తుండగా.. మరోవైపు తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఏకంగా పార్టీ కార్యకర్తల నుంచి విరాళాలు సేకరించి ఈ పుస్తకాన్ని ఆధారంగా చేసుకుని.. బయోపిక్ సినిమా నిర్మించాలని టిపిసిసి నేతలు ఉత్సాహం చూపుతున్నారు. క్విక్ కామర్స్ యాప్ ల నుంచి

2లో

జగన్ పిఏ ఎక్కడ?!

- అజ్ఞాతంలోకి నాగేశ్వర్ రెడ్డి
- అక్రమాస్తుల కేసుల్లో అరెస్ట్ అయ్యే అవకాశం
- అందుకే తాడేపల్లి కి దూరంగా?



భారత్ ఇప్పుడు సరికొత్త ఆట ఆడుతోంది

వికసిత్ భారత్ 2047 వాయిస్ ఆఫ్ యూత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోదీ

విపక్షాల వ్యవహారశైలిని గ్రాండ్ థెఫ్ట్ ఆటో వీడియో గేమ్‌తో పోల్చిన ప్రధాని

టెక్నాలజీని వాడుకుని ఫేక్ వీడియోలతో క్యారెక్టర్ అసాసినేషన్ చేస్తున్నారని ఆరోపణ

రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలపై అధిష్ఠానం దృష్టి

క్రమశిక్షణ విషయంలో నాయకులందరికీ ఒకే నిబంధనలు ఉంటాయన్న మహేశ్ గౌడ్

కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపణ

ఎస్ఎల్బీసీ, పాలమూరు ప్రాజెక్టులను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శ



కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ పరంగా అందరూ సమానమేనని, నేతలు ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

2లో

ఏపీలో మూడో విడత పంచాయతీ

ఎన్నికల నగారా..

డిసెంబర్ 2న పోలింగ్, కౌంటింగ్!

25 జిల్లాల్లోని ఎంపిక చేసిన మండలాల్లో ఎన్నికల నిర్వహణ

నవంబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ

నవంబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా విడుదల

డిసెంబర్ 2న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్

డిసెంబర్ 2 మధ్యాహ్నం 2 గంటల నుంచే కౌంటింగ్, ఫలితాలు



ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ పోరు మరింత వేడెక్కింది. రాష్ట్రంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం



హైదరాబాద్ హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి 9 కీలక ప్రాజెక్టుల జాబితా సమర్పించిన కోమటిరెడ్డి

వేదికపై ఆత్మీయ వ్యాఖ్యలతో నవ్వులు పూయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (IRC) వార్షిక సదస్సు కొనసాగుతోంది.



పుస్తకం చుట్టూ కాంగ్రెస్ రాజకీయం!



ప్రాంతీయ భాషల అనువాదాల వరకు కాంగ్రెస్ చేస్తున్న ఈ హడావిడి చూస్తుంటే.. ఎన్నికల సముద్రాన్ని కేవలం ఒక పుస్తకాన్ని పట్టుకొని ఈదేయాలని హస్తం పార్టీ కలలు కంటోంది.

అదో కుటుంబ కథ..

సోనియా గాంధీ ఆత్మకథ బిలాంగింగ్ అనేది ఒక భావోద్వేగ ఫలితమైన కుటుంబ కథ తప్ప.. అందులో సమకాలీన రాజకీయాలకు పనికొచ్చే నిజాయితీ పూరిత ఆత్మ పరిశీలన లేదని ఎక్కువమంది అభిప్రాయం. ముఖ్యంగా యుపిఏ హయాంలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసిన అవినీతి ఆరోపణలు, బంధుప్రీతి వంటి కీలక అంశాలను సోనియా గాంధీ వ్యూహాత్మకంగా దాటవేశారని.. పైగా గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ అని.. ఆర్ఎస్ఎస్ 1921లో స్థాపించబడిందని.. మహమ్మద్ పటేల్ 2022లో మరణించారని దాదాపు 15కు పైగా చారిత్రక, వాస్తవ తప్పిదాలు ఈ పుస్తకంలో దొరిలాయి. వీటిపై జాతీయ మీడియాలో సైతం కథనాలు వచ్చాయి.

సెంటిమెంట్ అస్త్రం..

కేవలం సెంటిమెంటును నమ్ముకుంది కాంగ్రెస్ పార్టీ. ఆ సెంటిమెంట్ తోనే ప్రజలకు టోపీ పెట్టాలని చూస్తోంది. కానీ భారతదేశ ఓటర్ల ఆలోచన విధానం గత రెండు దశాబ్దాలుగా పూర్తిగా మారిపోయిన విషయాన్ని మరిచిపోయింది. 1998- 2004 మధ్యకాలంలో ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలు, 2004లో ప్రధాని పదవిని త్యాగం చేయడం వంటి సెంటిమెంట్ అంశాలు ఓటర్లను కదిలించి ఉండవచ్చు. కానీ నేటి డిజిటల్ యుగంలో.. 2026 నాటి యువ ఓటర్లు కేవలం గతాన్ని, కుటుంబ త్యాగాలను, కన్నీటి గాథలను చూసి ఓట్లు వేసే స్థితిలో లేరు. పాలనా సామర్థ్యం, అభివృద్ధి నమూనా, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్తుపై స్పష్టమైన భరోసా ఇచ్చే నాయకత్వాన్ని నేటి సమాజం విశ్వసిస్తుంది.

అది కేవలం తాత్కాలికం..

సోనియా ఆత్మకథ పుస్తకం చుట్టూ మీడియా సృష్టించే హైప్ కేవలం తాత్కాలికమైన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించుకోవాలి. ఆ పుస్తకాన్ని పోటాపోటీగా కొనుగోలు చేస్తూ సోషల్ మీడియాలో ఎంత హడావిడి చేసినా.. మరో ఆరు నెలల తర్వాత ఈ పుస్తకం పూర్తిగా పాతబడిపోవడం ఖాయం. సామాన్య ఓటరు రోజువారి జీవితంలోని ధరల పెరుగుదల, ఉపాధి అవకాశాలు వంటి వాస్తవ సమస్యలకు పరిష్కారం చూపకుండా, కేవలం అగ్రనేతల ఆత్మకథను ఇంటింటికి పంచడం వల్ల క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంకు ఏమాత్రం పెరగదు. సంస్థాగత బలహీనతలను, క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణ లోపాలను సరిదిద్దుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అందుకు భిన్నంగా సెంటిమెంట్ రాజకీయాలపైనే ఆశలు పెట్టుకోవడం ఆత్మవంచన చేసుకోవడమే అవుతుంది.

జగన్ పిఏ ఎక్కడ?!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో ఇబ్బందికర పరిణామం. జగన్మోహన్ రెడ్డి పొలిటికల్ అసిస్టెంట్ కె నాగేశ్వర్ రెడ్డి త్వరలో అరెస్టు కాబోతున్నారన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో ఉంది. ప్రస్తుతం ఆయన తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి దూరంగా ఉన్నారు. అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ రాజకీయ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. కేఎన్ఆర్ గా పిలవబడే నాగేశ్వర్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో షెల్ కంపెనీలు, బినామీల పేర్లతో వందల కోట్ల రూపాయల విలువైన భూ దోపిడీకి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ఈ వ్యవహారంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కూడా రంగంలోకి దిగబోతున్నట్లు తెలుస్తుండడం వైసిపి వర్గాల్లో గుబులు రేపుతోంది.

ఎప్పటినుంచో సహాయకుడిగా..

రాజకీయంగా ఎప్పటినుంచో జగన్మోహన్ రెడ్డికి సహాయకుడిగా ఉన్నారు నాగేశ్వర్ రెడ్డి. ఈ తరుణంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు విశాఖలో రూ.250 కోట్ల విలువైన భూమిని, విజయవాడ శివారులో రియల్టర్స్ బెదిరించి 5400 గజాల స్థలాన్ని, తిరుపతి సమీపంలోని కేవీపీ పురం వద్ద అతి తక్కువ ధరకు పది ఎకరాల భూమిని తన భార్య పేరుతో కొనుగోలు చేసినట్లు సీట్ దర్యాప్తులో వెలుగు చూసింది. అంతేకాకుండా ఆయన సన్నిహితుడు, బినామీగా భావిస్తున్న కుందూరు రమణారెడ్డి ఇప్పటికే దేశం విడిచి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కేఎన్ఆర్ ను కూడా తాడేపల్లి ప్యాలెస్ కు దూరంగా ఉండాలని సూచించినట్లు చెబుతున్నారు. సీట్ దర్యాప్తులో వెలికి తీసిన అక్రమ ఆస్తులు, మనీలాండరింగ్ కోణాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఈడీ సేకరించి కేసులు నమోదు చేసే అవకాశం ఉందని వైసిపి వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలోనే దర్యాప్తు సంస్థల కదలికలు ముదురుతున్నందున ప్రస్తుతానికి తాడేపల్లి ప్యాలెస్ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేఎన్ఆర్ కు సూచనలు అందినట్లు ప్రచారం నడుస్తోంది.

కొట్టిపారేస్తున్న వైసిపి..

అయితే కేఎన్ఆర్ ఎక్కడికి పారిపోలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన అజ్ఞాతంలో వెళ్లిపోయారు అనేది కేవలం ప్రభుత్వ అనుకూల మీడియా సృష్టి అని.. కట్టు కథ మాత్రమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సిట్ విచారణకు ఆయన పూర్తిస్థాయిలో సహకరించారని.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా లేనిపోని కథనాలను ప్రచారం చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు తాడేపల్లి లో చక్రం తిప్పిన కేఎన్ఆర్ చుట్టూ నడుస్తున్న ఈ పరిణామాలు.. ఏపీ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారాయి.

రేషన్ కార్డు లేకపోయినా రూ.5 లక్షల బీమా..

పథకం ప్రారంభమయ్యే సమయానికి 59 ఏళ్ల లోపు ఉండి, ఆ తర్వాత గరిష్ఠ వయోపరిమితి దాటిన వారికి కూడా మరో ఏడాది పాటు ఈ బీమా రక్షణ కొనసాగుతుంది. ఈ పథకంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే.. రేషన్ కార్డు తప్పనిసరి కాదు. తెల్ల రేషన్ కార్డు లేని వారు కూడా నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో నామినీ వివరాలను సమర్పించడం తప్పనిసరి. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొనవచ్చు; ఆ సమయంలో ఎవరికి ఎంత శాతం వాటా ఇవ్వాలనేది స్పష్టంగా నమోదు చేయాల్సి ఉంటుంది.

దరఖాస్తు ప్రక్రియ:

ఈ పథకం అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నెల రోజుల పాటు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డు కార్యాలయాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డుతో పాటు, అందుబాటులో ఉంటే రేషన్ కార్డు తీసుకుని ఈ శిబిరాలకు వెళ్లవచ్చు. సిబ్బంది కూడా నేరుగా ఇళ్లను సందర్శించి వివరాలు సేకరిస్తారు. రేషన్ కార్డు లేని వారి కోసం ప్రత్యేక దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచారు. కుటుంబానికి ఒక దరఖాస్తు మాత్రమే అనుమతిస్తారు.



ప్రజల సౌలభ్యం కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా కూడా సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని ప్రభుత్వం త్వరలోనే అందుబాటులోకి తీసుకురానుంది.

చేనేత, మత్స్యకారులకు అదనపు లబ్ధి: ఇప్పటికే అమల్లో ఉన్న చేనేత కార్మికులు, మత్స్యకారుల బీమా పథకాల పరిహారాన్ని కూడా ప్రభుత్వం ఈ సందర్భంగా సవరించింది. గతంలో వీరికి రూ.2 లక్షలుగా ఉన్న బీమా మొత్తాన్ని, ఇకపై ఇందిరమ్మ పథకం కింద నేరుగా రూ.5 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ నెల రోజుల పాటు జరిగే ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

భారత్ ఇప్పుడు సరికొత్త ఆట ఆడుతోంది



దేశం ఇప్పుడు సరికొత్త లక్ష్యాలతో, కొత్త నిబంధనలతో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి మోదీ స్పష్టం చేశారు. 'వికసిత్ భారత్ ఏ 2047: వాయిస్ ఆఫ్ యూత్' వర్క్‌షాప్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ఆయన, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాల వ్యవహారశైలిని ప్రముఖ వీడియో గేమ్ 'గ్రాండ్ థెఫ్ట్ ఆటో' (జీటీఏ)తో పోల్చారు."వీడియో గేమ్‌ల ప్రపంచంలో జీటీఏ గురించి మనకు తెలుసు. అందులో ప్లేయర్ ఏమైనా చేయవచ్చు. ఏది పడితే అది లాక్కోవచ్చు, దేన్నైనా నాశనం చేయవచ్చు. అదే విధమైన 'అపరిమిత' స్వేచ్ఛను కొందరు వ్యక్తులు దేశానికి వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నారు. సాంకేతికతను ఆసరాగా చేసుకుని ఎవరిపై పడితే వారిపై క్యారెక్టర్ అసాసినేషన్ ప్రచారం చేస్తున్నారు. ఫేక్ వీడియోలతో తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారు" అని మండిపడ్డారు. కేవలం రాజకీయ శత్రుత్వంతో కొందరు వ్యక్తులు, కొన్ని పార్టీలు దేశ మనోధైర్యాన్ని, ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తూ అన్ని హద్దులూ దాటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అయితే, భారత్ పాత పద్ధతులను దాటి సరికొత్త ఆట ఆడుతోందని మోదీ పేర్కొన్నారు. నేడు దేశంలోని ప్రతి యువకుడు సరికొత్త ఆశయాలతో, సరికొత్త లక్ష్యంతో ఆలోచించాలని, నేటి భారత్‌కు కొత్త లక్ష్యాలు, కొత్త రూల్స్ ఉన్నాయని స్పష్టం చేశారు. రాబోయే 25 ఏళ్ల కాలం దేశ చరిత్రలో కీలకమైన 'అమృత కాలం' అని, 2047 నాటికి స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల వేళ భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని ప్రధాని వివరించారు. గవర్నర్లు, వైస్ ఛాన్సలర్లు పాల్గొన్న ఈ వర్క్‌షాప్ ద్వారా దేశ నిర్మాణానికి అవసరమైన వినూత్న ఆలోచనలను ప్రత్యేక పోర్టల్ ద్వారా పంచుకోవాలని ప్రధాని యువతకు పిలుపునిచ్చారు.

రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలపై అధిష్ఠానం దృష్టి

సొంత పార్టీ తీరుపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సదరు ఎమ్మెల్యేల ప్రకటనలను పార్టీ అధిష్ఠానం నిశితంగా గమనిస్తోందని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణకు త్వరలో రానున్న కొత్త పార్టీ ఇన్‌ఛార్జ్ ఈ పరిణామాలను సమగ్రంగా పరిశీలిస్తారని చెప్పారు. కాంగ్రెస్ ఒక ప్రజాస్వామిక పార్టీ అని, దేనికైనా సరైన సమయం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో కొండా సురేఖ వ్యవహారంలోనూ చర్యలకు ముందు పలు అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి విషయంలో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అంగీకరించిందని, ఇప్పుడు కేంద్ర బలగాలు డ్యామ్‌ల వద్ద ఉండటానికి ఆ నిర్ణయాలే కారణమని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణకు కీలకమైన ఎస్ఎల్బీసీ సొరంగం పనులను, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పదేళ్లపాటు పక్కన పెట్టారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో సుమారు రూ.1.84 లక్షల కోట్ల ప్రజాధనం వృథా అయిందని ఆరోపిస్తూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన 70 శాతం వాటా కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని ఆయన తెలిపారు. అంతకుముందు, హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి మహేశ్ కుమార్ గౌడ్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. దేశ సమగ్రతకు, పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆశయాల సాధనలో భాగంగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూత

తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయిందంటూ కేసీఆర్ ఆవేదన

మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయం నుంచి విద్యాసాగర్‌తో తనకు ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "వరంగల్ కేంద్రంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యాసాగర్ మరణంతో తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయింది" అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వరంగల్ వేదికగా సాగిన పోరాటాల్లో, ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని గుర్తుచేశారు.అచ్చా విద్యాసాగర్ మృతి పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి, పార్టీకి విద్యాసాగర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మరణం పార్టీకి, ఉద్యమకారులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏపీలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నగారా..

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధికారికంగా విడుదల చేశారు. రాష్ట్రంలోని 25 జిల్లాల పరిధిలో ఎంపిక చేసిన మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవులకు ఈ విడతలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ నెల 13న తొలి విడత, 16న రెండో విడత నోటిఫికేషన్లు వెలువడి ఎన్నికల ప్రక్రియ జోరుగా సాగుతోంది. తాజా షెడ్యూల్ ప్రకారం.. నవంబర్ 21న రిటర్నింగ్ అధికారులు ఫారమ్-1 ద్వారా ఎన్నికల నోటీసు జారీ చేసి, వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. అదే రోజు నుంచి నవంబర్ 23వ తేదీ వరకు (ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు) నామినేషన్లను స్వీకరిస్తారు. 24న నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై 25న సాయంత్రం 5 గంటల వరకు ఆర్డీఓ వద్ద అప్పీల్ చేసుకోవడానికి అవకాశముంది. ఈ అప్పీళ్లను అధికారులు 26న పరిష్కరిస్తారు. నవంబర్ 27న మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం అదే రోజు పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.డిసెంబర్ 2న ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే అదే రోజు మధ్యాహ్నం 2:00 గంటల నుంచి ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిస్తారు. ఫలితాలు వచ్చిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. ఒకవేళ ఏవైనా కారణాలతో ఆ రోజు సాధ్యం కాకపోతే, సెలవు దినమైనప్పటికీ మరుసటి రోజు తప్పనిసరిగా ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే డిసెంబర్ 3న నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం లెక్కింపు చేపడతారు. కోర్టు స్టేలు, న్యాయపరమైన అడ్డంకులు ఉన్న పంచాయతీల్లో ఎన్నికల నోటీసులు జారీ చేయవద్దని జిల్లా కలెక్టర్లను కమిషన్ ఆదేశించింది.

హైదరాబాద్ హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు

ఈ ప్రారంభోత్సవ వేదికపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య ఆసక్తికరమైన, ఆత్మీయ వాతావరణం కనిపించింది. కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రహదారుల నెట్‌వర్క్ విస్తరణకు సంబంధించి కీలక ప్రాజెక్టుల జాబితాను కేంద్ర మంత్రికి సమర్పించారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించడం, హైదరాబాద్-శ్రీశైలం 61 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు మొత్తం 9 ప్రధాన ప్రాజెక్టుల ప్రతిపాదనలను ఆయన కేంద్రం ముందు ఉంచారు.అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మంత్రి కోమటిరెడ్డి అందించిన ప్రాజెక్టుల జాబితాను ప్రస్తావిస్తూ సరదాగా చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. సీఎం మాట్లాడుతూ.. "నా సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మన రాష్ట్ర అవసరాల పెద్ద జాబితానే మీకు ఇచ్చారు. నేను వాటిని మళ్లీ రిపీట్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కోమటిరెడ్డి గారు మీ శ్రేయోభిలాషి, మీ అనుచరుడు, మీ వీరాభిమాని. ఆయనే అన్నీ చూసుకుంటారు. వాటి గురించి నేను పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు" అని వ్యాఖ్యానించారు. దీంతో గడ్కరీతో సహా సభలోని వారంతా నవ్వుల్లో మునిగిపోయారు. రహదారుల అభివృద్ధి ద్వారానే ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుందని, రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ముందుకు సాగాలని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ సదస్సు నవంబర్ 22 వరకు కొనసాగనుంది.



మార్చిలోనే జగన్ పాదయాత్ర!

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఆయన ఏదో పెద్ద మాస్టర్ ప్లాన్ వేస్తున్నారని.. వచ్చే ఏడాది మార్చి నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారని వైసీపీ సానుభూతిపరులు, సోషల్ మీడియా హ్యాండర్లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిరాశలో ఉన్న క్యాడర్లో ఉత్సాహం నింపడానికి.. ఆయన మళ్లీ పాదయాత్ర చేస్తారని సంకేతాలను పార్టీ శ్రేణులకు పంపుతున్నట్లు స్పష్టం అవుతుంది.

తెర వెనుక రాజకీయాలకి..

అయితే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విషయంలో ఎప్పటికప్పుడు కొత్త ప్రచారం జరుగుతూనే ఉంది. జగన్మోహన్ రెడ్డి నేరుగా ప్రజల్లోకి వచ్చి పాదయాత్ర చేయడం కంటే.. తెర వెనుక రాజకీయాలు నడపడానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. ఈ విషయం వైసిపి ముఖ్య నేతలకు కూడా తెలుసు. గతంలో ప్రకటించిన పలు కార్యక్రమాలను వాయిదా వేసుకున్న తరహాలోనే.. పాదయాత్ర విషయంలోనూ కేవలం ప్రచారం మాత్రమే జరుగుతోందని.. ఆయన క్షేత్రస్థాయిలోకి దిగడం అనుమానమేనని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి.

వ్యూహాత్మక కోణం..

తాజాగా మార్చిలో పాదయాత్ర అంటూ జరుగుతున్న ప్రచారం వెనుక ఒక వ్యూహాత్మక కోణం దాగి ఉందని చర్చ జోరుగా సాగుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో, కేంద్ర స్థాయిలో దర్యాప్తు సంస్థలు పలు కీలక కేసుల విచారణను వేగవంతం చేశాయి. వచ్చే మార్చినాటికి ఆ కేసుల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుని ఆయనకు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.



ఒకవేళ దర్యాప్తు సంస్థలు కట్టిన చర్యలకు ఉపక్రమిస్తే.. ప్రజా సమస్యలపై పాదయాత్రకు సిద్ధమవుతుంటే ప్రభుత్వం రాజకీయ కక్షతో అరెస్టు చేయించింది అనే సానుభూతి కోణాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకే నన్న అనుమానం వ్యక్తం అవుతుంది. అందుకే మార్చిలో పాదయాత్ర ప్రచారాన్ని తెరపైకి తెచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

ఉక్కిరి బిక్కిరి..

స్థానిక ఎన్నికల్లో వరుస పరాజయాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో కనీసం ఉనికి చాటుకోలేకపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా దారుణ పరాజయం చవిచూసింది. అందుకే పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు.. ప్రజల్లో ఆదరణ తగ్గలేదని నిరూపించుకునేందుకు మార్చిలో పాదయాత్ర చేసి.. అరెస్టులు జరిగితే హైప్ క్రియేట్ చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలుగా.. విశ్లేషకులు భావిస్తున్నారు.

భద్రాచలం వాణిజ్య మండలి ఎన్నికల్లో వివాదాల ముసురు!

నిబంధనలకు నీళ్లొదిలారంటూ వ్యాపారుల గళం.. కోర్టు మెట్లెక్కేందుకు సిద్ధం!

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19: భద్రాచలం పట్టణంలోని సుమారు రెండు వేల మంది వ్యాపారుల ప్రయోజనాలకు వేదికైన 'శ్రీ సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్' ఎన్నికల వ్యవహారం ఇప్పుడు స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 29న జరగనున్న ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లోపించిందని, నిబంధనలను తుంగలో తొక్కుతూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని పట్టణ ప్రముఖ వ్యాపారులు బచ్చు శ్రీనివాస్, కల్కి వాసు, భరత్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఎన్నికల ప్రక్రియపై తమ ఆవేదనను, అభ్యంతరాలను మీడియా ముందుంచారు.

అంగీకార పత్రం పేరుతో అనర్హత వేటు కుట్ర!

ఈ సందర్భంగా బచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ.. చాంబర్ ఆఫ్ కామర్స్ బైలాస్ (నియమావళి)లో ఎక్కడా లేని కొత్త నిబంధనలను అభ్యర్థుల అంగీకార పత్రంలో చొప్పించారని ఆరోపించారు. ఆ పత్రంపై సంతకం చేస్తేనే పోటీలో కొనసాగేందుకు అర్హత ఉంటుందని,



లేనిపక్షంలో పోటీకి అనర్హులుగా ప్రకటిస్తామని చెప్పడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. తమను ఎన్నికల బరిలో లేకుండా తప్పించేందుకే ఇలాంటి కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

ఎన్నికల అధికారి ఎంపికపైనా అభ్యంతరాలు

సుమారు 2 వేల మంది సభ్యులు ఉన్న ప్రతిష్టాత్మక సంస్థ ఎన్నికలను అత్యంత నిష్పక్షపాతంగా నిర్వహించాల్సి ఉండగా, కనీసం ఎన్నికల అధికారిని కూడా సభ్యులందరి ఏకాభిప్రాయంతో, పారదర్శకంగా ఎంపిక చేయలేదని వ్యాపారులు విమర్శించారు. ఆగస్టు 2వ తేదీ నుంచి మొదలైన ఈ ఎన్నికల ప్రక్రియలో అడుగడుగునా లోపాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా నిర్వాహకులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సభ్యత్వ నిధుల లెక్కలపై నిలదీత

ఎన్నికల నిబంధనలతో పాటు ఆర్థిక పారదర్శకతపైనా వ్యాపారులు ప్రధానంగా ప్రశ్నలు సంధించారు. సంస్థలోని సుమారు 2 వేల మంది వ్యాపారుల సభ్యత్వాలకు సంబంధించి వసూలు చేసిన నగదు మొత్తాన్ని పూర్తిస్థాయిలో బ్యాంకు ఖాతాలో జమ చేయలేదనే ఆరోపణలు ఉన్నాయని, ఈ విషయంపై తక్షణమే సభ్యులకు స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.


న్యాయపోరాటానికి సిద్ధం

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల తీరుపై తాము తీవ్ర అసంతృప్తితో ఉన్నామని, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ ప్రక్రియపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు బచ్చు శ్రీనివాస్ స్పష్టం చేశారు. న్యాయదేవత ఇచ్చే తీర్పునకు తాము పూర్తిగా కట్టుబడి ఉంటామని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో పలువురు స్థానిక వ్యాపారులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ 59వ డివిజన్ ఆర్.యన్ రెడ్డి నగర్ శ్రీ శక్తి నగర్ కాలనీలో 19లక్షల రూపాయలతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోల్ల సబిత ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ బిఆర్ యస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆర్కల భూపాల్ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల లార్డ్స్ బీరప్ప, నాయకులు సిరూర్ బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల భరత్, దయానంద్ ముదిరాజ్, అర్జున్, జంగయ్య, చారి, మహిళ విభాగం అధ్యక్షురాలు సునీత బాలరాజ్ , సుర్వి లత శేఖర్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



లార్డ్స్ స్కూల్ లో " క్రీడో "త్సవం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మల్లాపూర్ లోని లార్డ్స్ స్కూల్లో ఉత్సాహంగా క్రీడో కార్యక్రమం జరిగింది. ఈ క్రీడోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, లార్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత , డీన్ సతీష్ పాల్గొని విద్యార్థుల ప్రతిభాపాఠవాలు, ప్రారంభ విద్యా ప్రయాణం, అభ్యాస విధానాలను గురించి మాట్లాడారు. అందులో భాగంగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ క్రీడో వల్ల పిల్లలకు మానసిక ఉల్లాసము, సృజనాత్మకత ఆలోచనలకు దారితీస్తాయని అంటూ ప్రస్తావించారు. తదుపరి వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడో యొక్క ఉద్దేశం పిల్లల మానసిక అభివృద్ధిని, ఇంగ్లీషు అనర్గళంగా మాట్లాడడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. డీన్ సతీష్ మాట్లాడుతూ పేరెంట్స్ కి ఈ కార్యక్రమం వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయో పేరెంట్స్ కూడా ఏ విధంగా ప్రతిస్పందించాలనే అంశంపై స్పందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ కొండల్ రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శబరిమల యాత్రకు వచ్చే ఏపీ, తెలంగాణ భక్తులకు కేరళ ప్రభుత్వం, ఆలయ బోర్డు కీలక విన్నపం

పంబా నదిలో వస్త్రాలు వదలొద్దని కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ బోర్డు విన్నపం

వస్త్రాలు వదిలేయడం వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతోందని ఆందోళన

ఈ విషయంలో భక్తులను చైతన్యపరచాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు లేఖ

శబరిమల యాత్రకు వెళ్లే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అయ్యప్ప భక్తులకు కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) కీలక విజ్ఞప్తి చేశాయి. పవిత్రమైన పంబా నదిలో స్నానమాచరించిన అనంతరం భక్తులు తమ దుస్తులను నదిలోనే వదిలివేయవద్దని కోరాయి. ఈ విషయమై భక్తులలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరుతూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు (సీఎస్) బోర్డు అధికారికంగా లేఖలు రాసింది. వార్షిక మండల-మకరవిళక్కు యాత్ర ప్రారంభమైన నేపథ్యంలో, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. పంబా నదిలో స్నానం చేసిన తర్వాత భక్తులు తాము ధరించిన సంప్రదాయ దుస్తులను నదిలోనే విడిచిపెడుతుండటంతో తీవ్రమైన నదీ కాలుష్యం ఏర్పడుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. "పంబా నదిలో దుస్తులు వదిలేయాలనే నిబంధన ఏ శాస్త్రంలోనూ, అయ్యప్ప పూజా విధానంలోనూ లేదు" అని దేవస్థానం బోర్డు స్పష్టం చేసింది. కొందరు గురుస్వాములు చెప్పే మాటలు విని భక్తులు ఇలా చేస్తున్నారని, దీనివల్ల పవిత్రమైన నదిలో వైరస్‌లు వ్యాపించి నీరు కలుషితమవుతోందని బోర్డు ప్రతినిధులు పేర్కొన్నారు. భక్తులు విడిచిపెట్టే దుస్తులు వందల ట్రక్కుల కొద్దీ పేరుకుపోతున్నాయని, వాటిని తొలగించడం పారిశుద్ధ్య సిబ్బందికి పెను భారంగా మారుతోందని వివరించారు. ఈ ఏడాది శబరిమల యాత్రను 'క్లీన్ శబరిమల, పవిత్ర శబరిమల' అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంబా నది పవిత్రతను, పర్యావరణాన్ని కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ ప్రచార మాధ్యమాల ద్వారా భక్తులకు అవగాహన కల్పించి సహకరించాలని కోరారు.



పేద పిల్లల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన పుట్టినరోజు వేడుక

సుష్మ,ప్రీతిల జన్మదినం సందర్భంగా 300 మందికి పైగా చిన్నారులకు అల్పాహార వితరణ

మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్ : సేవా భావమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని చాటిచెబుతూ, కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సుష్మ,ప్రీతి ల పుట్టినరోజును పురస్కరించుకుని అనాథ మరియు పేద పిల్లలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా చిన్నారులకు రుచికరమైన అల్పాహారాన్ని అందజేసి వారి ఆకలి తీర్చారు. పుట్టినరోజు వేడుకను కేవలం వ్యక్తిగత సంబరానికే పరిమితం చేయకుండా, సమాజంలోని నిరుపేద చిన్నారులతో ఆనందాన్ని పంచుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలో చిన్నారులందరూ ప్రీతి తో కలిసి కేక్ కట్ చేసి, ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారుల ఆనందోత్సాహాలు, చిరునవ్వులతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకను జరుపుకోవడం ద్వారా ప్రీతి సేవాభావానికి చక్కని ఉదాహరణగా నిలిచారు.ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్,ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభకార్యాలను సమాజంలోని పేద, అనాథ పిల్లలతో పంచుకోవాలని పిలుపునిచ్చారు. మన ఆనందంలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారికి అందించినప్పుడే ఆ వేడుకలకు నిజమైన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై నిరుపేద చిన్నారుల జీవితాల్లో ఆనందాన్ని నింపేందుకు దాతలు, సేవాభిలాషులు ముందుకు రావాలని కృష్ణ గోపాల్ సేవా సమితి విజ్ఞప్తి చేసింది. మీ శుభకార్యాలను సేవా కార్యక్రమాలుగా మలచుకోండి... చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులకు కారణం కండి!సేవా కార్యక్రమాల కోసం సంప్రదించండి:

81068 76999, కృష్ణ గోపాల్ సేవా సమితి,

మానవ సేవే మాధవ సేవ... సేవే మన ధర్మం!

చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి.

ఎస్పై పరమేష్ -సైబర్ నేరాలు,డ్రగ్స్,ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు.



కేశంపేట,(క్రైమ్ మిర్రర్):విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్పై పరమేష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో గ్లోబల్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్పై పరమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.మత్తు పదార్థాలు,మద్యం, గంజాయి వంటివి సేవించడం వలన మానసికంగా కుంగిపోయి జీవితం నాశనమైపోతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోను మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ అక్రమ విక్రయాలు, సైబర్ క్రైం ద్వారా జరిగే మోసాలు,ఆర్థిక నష్టాలపై అవగాహన కల్పించారు.18 ఏళ్లలోపు బాలబాలికల రక్షణ కోసం ఉన్న పోక్సో చట్టం గురించి, 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' (మంచి స్పర్శ – చెడు స్పర్శ) మధ్య తేడాను విద్యార్థులకు విపులంగా వివరించారు.ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా,వేధించినా భయపడకుండా తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు ధైర్యం చెప్పాలన్నారు.ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం 112 / 100 (పోలీస్ అత్యవసర సేవలు), 1098 (చైల్డ్‌లైన్), 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్), మరియు 1908 / 1933 (యాంటీ నార్కోటిక్స్ హెల్ప్‌లైన్) నంబర్లను తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్లోబల్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 శుక్రవారం 20-11-2026



రామగుండం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్న గారి కూతురు కోరుకంటి. ఉజ్వల గారి జన్మదిన వేడుకలు.

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్: స్మైల్ కేర్ ఫౌండేషన్ ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కటింగ్ మరియు నూతన వస్త్రాలు 35వ డివిజన్ ఇంచార్జ్ రేగుంట సత్యవతి కొమురయ్య రామగుండం యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మేటి వాసు గార్ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మన్న కార్పొరేటర్ కర్క పద్మజ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు పెల్లి శ్రీనివాస్. బుర్రి వెంకటేష్ పాలడుగుల కనకరాజు రామరాజు హరికృష్ణ ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంతో పాటు, తాళ్ల సింగారం, ఎడవల్లి గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇస్తుందని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రావు , ఎంపీడీఓ సునీత, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి,సర్పంచ్ లు మహేశ్వరం మల్లికార్జున, జటంగి సరిత కృష్ణ, జటంగి నాగలక్ష్మి గణేష్, నూతనకల్ ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి ,చురకంటి చంద్రారెడ్డి ,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి ,జహంగీర్, బద్రి,ఏపిఎం ఝాన్సీ సెక్రటరీ రవి శర్మ ,ఉదయ్, మహిళ సంఘశీ సభ్యులు, రైతులు మరియు ఇతరులు పాల్గున్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఉత్సాహంగా మ్యూజికల్ చైర్స్ పోటీలు



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఖమ్మంలో మ్యూజికల్ చైర్స్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ, చదువుతో పాటు ఆటలు, వినోద కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం, ఉత్సాహం కలుగుతాయని, ఇలాంటి పోటీలు స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర్ షేక్, నాగండ్ల మాధవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చంద్రిక, చెల్లా ప్రతిభా రెడ్డి, వొయ్యూరి ఝాన్సీ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. పద్మజ, గ్రేడ్-I లైబ్రేరియన్ సి.హెచ్. మాలసూరి, గ్రేడ్-III లైబ్రేరియన్లు బాబు, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కేసీఆర్ పోరాట స్ఫూర్తిని చాటుకోవాలి...

మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్



పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్: చావునోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోరాట స్ఫూర్తిని చాటుకోవాలని మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ గారు పిలుపునిచ్చారు. నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో తలపెట్టిన దీక్షాదివస్ బహిరంగసభకు మంథని పట్టణంలోని దీ బాంకెట్ హాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన కొన్నేళ్లుగా మనం నవంబర్ 29ని దీక్షాదివస్‌గా జరుపుకోవడం జరుగుతుందని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పోరాట స్ఫూర్తిని చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ స్ఫూర్తినిగా సమాజ సేవ కోసం రాష్ట్ర ప్రగతిలో ముందుకు పోవడానికి పునరంకితం కావాలన్నారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన ప్రాంతంలోనే దీక్షా దివస్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరువుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాను విద్యార్థి ఉద్యమ నాయకుడిగా పని చేస్తున్నామని, హైదరాబాద్ సిక్త్ జోన్‌గా ఉండగా ఫ్రీజోన్‌గా డిక్లర్ చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దానిని ఇంప్లీమెంట్ చేసేందుకు ప్రయత్నించిందన్నారు. ఈ క్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ఈనాడు హైదరాబాద్ ఫ్రీజోన్ అంటరు మళ్లీ తెలంగాణ ఫ్రీజోన్ అంటే మన పిల్లల భవిష్యత్ ఏం కావాలని, ఇప్పటికే కృష్ణ గోదావరినది నీళ్లు తీసుకుపోతున్నారని, మన ఆదాయం, నిదులు తీసుకెళ్లి రాయసీమలో ఖర్చు చేస్తున్నారని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. మన ప్రాంతంలో సింగరేణి బొగ్గు లభిస్తే ఎక్కడో పవర్ ప్లాంట్ పెట్టి మనకు తీరని అన్యాయం చేస్తున్నారని, దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారని తెలిపారు. నీళ్లు, నియామకాలు, నిదులపై నిరాహార దీక్షలు, ధర్నాలు, ఆందోళనలు చేస్తే సరిపోదని అయితే తెలంగాణ జైత్రయాత్ర జరుగాలని లేకపోతే కేసీఆర్ శవయాత్ర జరుగాలని, తాను ఆమరణనిరాహార దీక్ష చేస్తామని అక్టోబర్ 21న సిద్దిపేటలో జరిగిన ఉద్యోగ గర్జనలో ప్రకటించారని, కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడోనని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేసి ఆస్పత్రికి తరలించారని తెలిపారు. తాము కేసీఆర్ చూడాలన్నా అనుమతి ఇవ్వకపోవడంతో ఆందోళనలు చేశామని, చివరకు తమకు అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు. ఇలా కేసీఆర్ చావునోట్లో తలపెడితేనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ఈ విషయాన్ని నేటి యువతరానికి చాటి చెప్పాలన్నారు. అంతేకాకుండా ఆనాడు సమైక్యాంధ్ర పాలనలో తెలంగాన రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, కానీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మాత్రం అప్పటి ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతూ తెలంగాణ ఆకాంక్ష లేదని, ఉద్యమాన్ని నీరు గార్చేలా ప్రయత్నించాడని అన్నారు. ముఖ్యమంత్రిని ఇక్కడకు తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమకారులను అణిచివేసే ప్రయత్నంచేసిన మంథని ఎమ్మెల్యే తెలంగాణ ద్రోహి అనే విషయాన్ని గమనించాలన్నారు. ఆనాడు మంత్రిగా మంథనికి వస్తుంటే ఈ ప్రాంతానికి చెందిన ఉద్యమకారులను పోలీసులతో అరెస్ట్ చేయించి నిర్భందించిన ఘనత ఆయనదేనని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుక లారీలను ఆపివేస్తామని ప్రకటించిన మంథని ఎమ్మెల్యే ఆనాడు అదే ఇసుక దందాను నడిపిస్తూ మాఫియాకు తెరలేపాడని విమర్శించారు. మూడేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని, రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చరిత్రలో ఎంతో మంది ముఖ్యమంత్రులు వస్తుంటారు పోతుంటారని, కానీ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చింది ఎవరంటే కేసీఆర్ అని చెప్తారని, తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తర్వాత ఎలాంటి మార్పు వచ్చిందో చెప్పాలని, కేసీఆర్ ఉద్యమం, త్యాగాలను నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పెద్దపల్లి పార్ల మెంట్ పరిధిలోని మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ పార్టీశ్రేణులు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్షాదివస్ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాయణపేట సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి బరిలో తెల్లం నాగరాజు!

పంచాయతీ సమగ్ర అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

యువతకు, మహిళలకు, పేదలకు అండగా ఉంటా -- తెల్లం నాగరాజు



ఎటపాక ، పోలవరం జిల్లా నవంబర్ 19: పోలవరం జిల్లా, ఎటపాక మండలం రాయణపేట పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో యువకుడు, విద్యావంతుడు, ప్రజలకు సుపరిచితుడైన తెల్లం నాగరాజు స్వతంత్ర అభ్యర్థిగా నిలుస్తున్నారు. పంచాయతీని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తెల్లం నాగరాజు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సులతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. రాయణపేట పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

పంచాయతీలో ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

యువతకు ప్రోత్సాహం.. మహిళలకు అండ

గ్రామ అభివృద్ధిలో యువతను భాగస్వాములను చేస్తూ వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తానని నాగరాజు పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని పంచాయతీ అభివృద్ధికి కృషి చేయడమే తన అభిమతమని స్పష్టం చేశారు.

సేవ చేయాలనే సంకల్పంతో స్వతంత్ర పోటీ

ఎలాంటి పదవీ వ్యామోహం లేకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెల్లం నాగరాజు తెలిపారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. రాయణపేట పంచాయతీ అభివృద్ధికి తనకు ఒక అవకాశం కల్పించి, ఆదరించి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.

కార్తీక ల్యాండ్ సర్వేయింగ్స్ కార్యాలయం ప్రారంభించిన తాసిల్దార్ రాంప్రసాద్





ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : నేలకొండపల్లి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ పక్కన సర్వేయర్ చెరుకుపల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక ల్యాండ్ సర్వేయింగ్స్ కార్యాలయాన్ని నేలకొండపల్లి తాహసిల్దారు రాంప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ సంఘం మండల అధ్యక్షుడు తెల్ల గొర్ల లింగస్వామి బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున రాష్ట్ర కాంగ్రెస్ యూత్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని బంధుమిత్రులు రియల్ ఎస్టేట్ సభ్యులు స్నేహితులు హాజరై వీరబాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న జెర్రిపోతుల సత్యనారాయణ భైరవునిపల్లి సర్పంచ్ గుమ్మడపు లక్ష్మణరావు మైశా శంకర్ జెర్రిపోతుల సత్యనారాయణ కైలాస్ వెంకటేశ్వర్లు కట్టెకోళ్ల చిన్ని కృష్ణ మార వీరయ్య చింతలపాటి భాస్కర్ నరసింహ చారి రేలా నరసింహారెడ్డి ముక్కంటి గునగంటి రామ్మూర్తి మల్లబోయిన శీను ఆర్ఎంపి సైదులు మరికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



డీ ఎల్ ఎఫ్ లో షేక్ క్రేజీ సందడి..

రిబ్బన్ కట్ చేసిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా....

గచ్చిబౌలి క్రైమ్ మిర్రర్ : గచ్చిబౌలి డీ ఎల్ ఎఫ్ ఫుడ్ కోర్ట్ లో "షేక్ క్రేజీ - క్రేవ్ ఇట్ . షేక్ ఇట్ . లవ్ ఇట్ ." నూతన స్టోర్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా , కాసాని వీరేష్ తో కలిసి హాజరై రిబ్బన్ కట్ చేసి స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ, గచ్చిబౌలి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో యువతకు నచ్చేలా నాణ్యతతో కూడిన స్టోర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని, షేక్ క్రేజీ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు రాధిక, రమేష్ గౌడ్ మాట్లాడుతూ, బెస్ట్ క్వాలిటీ, ఫ్రెష్ ఇంగ్రీడియంట్స్ తో చాక్లెట్, ఓరియో, కిట్ క్యాట్, ఫ్రూట్ షేక్స్, థిక్ షేక్స్, కోల్డ్ కాఫీ వంటి ఎన్నో వెరైటీ ఫ్లేవర్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

ఇందిరా గాంధీ విగ్రహానికి ఘన నివాళులర్పించిన పట్వారీ శశిధర్



కూకట్ పల్లి, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్) : భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా "ఆల్విన్ కాలనీ డివిజన్" ఎల్లమ్మబండలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి, ఆమెకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ లిదొడ్ల వెంకటేష్ గౌడ్, "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్, డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ నాయకులతో కలిసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. దేశ ఐక్యత, ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం ఇందిరా గాంధీ చేసిన విశేష కృషి, ఆమె చూపిన ధైర్యం, నాయకత్వం, దేశం పట్ల అంకితభావం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె జీవిత ప్రస్థానం, ప్రజల కోసం చేసిన సేవలు నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శివరాజ్ గౌడ్, సిహెచ్. భాస్కర్, మల్లేష్, ఖలీం, మహేష్, రవీందర్, వెంకట్, మహిళా నాయకురాలు ఎస్.కె. బీబీ, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంట్రాక్టులు, కమిషన్ల పంచాయతీలు: మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

కాంట్రాక్టులు ఇవ్వలేదనే సీఎంను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిడుతున్నాడు

గట్టుప్పల పేరు డిల్లీ దాక తీసుకెళ్లిన కర్నాటి వెంకటేశం-వజ్రమ్మ దంపతులకు ఘన సన్మానం





గట్టుప్పల,క్రైమ్ మిర్రర్ః ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేల నడుమ కాంట్రాక్టులు, కమిషన్ల పంచాయతీలే తప్ప ప్రజలకు మంచి చేయాలని ఏ మాత్రం లేదని, ప్రజా ధనాన్ని కాజేస్తున్నారని, నిధులు నేతల జేబుల్లోకి వెళ్తున్నాయంటు తీవ్రంగా మండి పడ్డారు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి.... గట్టుప్పల గ్రామంలో గురువారం కర్నాటి వెంకటేశం-వజ్రమ్మ దంపతులకు ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన హాజరైన మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనకు మంత్రి పదవి, కాంట్రాక్టులు ఇవ్వలేదనే అక్కస్‌తోనే సీఎం రేవంత్ రెడ్డిని తిడుతున్నారని రేపు కాంట్రాక్టులు ఇస్తే స్వరం మారుతుందని ఎద్దేవ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో తాను మంత్రిగా, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన, మంజూరు చేసిన రోడ్లు తప్ప కొత్తగా వేసింది ఏమి లేదన్నారు. కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పదవులు, పైసల తప్ప ప్రజల బాగోగులు, నియోజకవర్గ అభివృద్ధి ఏనాడు పట్టలేదని విమర్శించారు. గట్టుప్పల పేరును డిల్లీ దాక తీసుకెళ్లిన కర్నాటి వెంకటేశం-వజ్రమ్మ దంపతులను ఈ సందర్భంగా అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మేల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టుల కోసం ఆనాడు రాజగోపాల్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లారని, ఇపుడు కూడా కాంట్రాక్టులు పదవులకోసమే పాకులాడుతున్నారంటు తీవ్రంగా విమర్శించారు. మునుగోడు నియోజకవర్గానికి చేసింది ఏమి లేదంటు ఎద్దేవా చేశారు. కర్నాటి వెంకటేశాన్ని వ్యక్తిగతంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయనకు తామంతా ఉన్నమాని ఆయనను ఏమి చేయలేరని తెలిపారు. కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎన్ని ఇబ్బందులు పెట్టిన కార్మికులు తనపై నమ్మకంతో గెలిపించారని, అలాగే ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ వీవర్స్ సొసైటీ లిమిటెడ్ న్యూడిల్లీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఎన్నిక విషయంలోనూ ఇబ్బందులకు గురిచేసినప్పటికీ తనను సహకార సంఘాల అధ్యక్షులు గెలిపించారని తెలిపారు. తన గెలుపుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అభినందన సభలో పలువురు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పద్మశాలీ నాయకులు నాయకులు, చేనేతలు ఈసందర్భంగా కర్నాటి వెంకటేశం దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖ్యామ మల్లేష్, పల్లె రవికుమార్, పాల్వాయి స్రవంతిరెడ్డి,పుల్లెంల వెంకటనారాయణరెడ్డి, అవ్వారి గీతాశ్రీనివాసులు, బుచ్చిరెడ్డి, చెరుపల్లి భాస్కర్, బండారు చంద్రయ్య, పున్న కిషోర్, గుర్రం వెంకట్‌రెడ్డి, కొత్తపాటి సతీష్, యాదిరెడ్డి, ఇరిగి రామన్న, విజయ్, పెండ్యాల గీత, సువర్ణ, నర్సింహా, రమేష్, సురేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టే వద్ద ఘోర ప్రమాదం








ట్రాక్టర్ బోల్తాతో వలస కార్మికుడి మృతి!

మట్టిలో కూరుకుపోయి ఊపిరాడక యువకుడి దుర్మరణం

పొట్టకూటి కోసం ఒడిశా నుంచి వచ్చి.. విగతజీవిగా మారిన వైనం

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- పొట్టకూటి కోసం స్వరాష్ట్రాన్ని విడిచి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటున్న ఓ యువకుడిని మృత్యువు ట్రాక్టర్ రూపంలో కబళించింది. ఇటుక బట్టీ వద్ద పని చేస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఒడిశా రాష్ట్రానికి చెందిన సుమారు 22 ఏళ్ల యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామ శివారులోని చెరువు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన యువకుడు కాటేపల్లి గ్రామ శివారులోని ఇటుక బట్టీ వద్ద నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. ఇటుకల తయారీలో భాగంగా గ్రిల్ అమర్చిన ట్రాక్టర్‌తో ఎర్రమట్టిని తొక్కించే పనిలో నిమగ్నమయ్యాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా ట్రాక్టర్ అదుపుతప్పి యువకుడిపై బోల్తా పడింది. ట్రాక్టర్ కింద చిక్కుకున్న యువకుడు మట్టిలో కూరుకుపోయి తీవ్రంగా గాయపడటంతో పాటు ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో ఇటుక బట్టీ వద్ద పనిచేస్తున్న కార్మికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించి తదుపరి చర్యలు చేపట్టారు.



ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానం

టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్



కూకట్ పల్లి, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్) : మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అల్లాపూర్ డివిజన్‌లో డివిజన్ ప్రెసిడెంట్ వాజిద్ పాషా ఆధ్వర్యంలో, మూసాపేట్ విలేజ్ సమీపంలో డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ ఆధ్వర్యంలో, ఐజీ పురంలో అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బండి రమేష్ పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాల ద్వారా దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. ఇందిరాగాంధీ ఆశయాలు, ఆదర్శాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్లు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గర్భిణులకు నాణ్యమైన వైద్యం అందించి మాతృ, శిశు మరణాలను నివారించాలి: డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్

జిల్లాలో మాతృ, శిశు మరణాలపై వైద్యాధికారులతో సమీక్ష, ఆడిట్

మంచిర్యాల నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్) : జిల్లాలో మాతృ, శిశు మరణాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. బుధవారం మంచిర్యాల జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాతృ, శిశు మరణాలపై సమీక్ష, ఆడిట్ సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది జిల్లాలో నమోదైన రెండు మాతృ మరణాలు, ఆరు శిశు మరణాలకు సంబంధించిన కారణాలు, వైద్య సేవల అందుబాటు, తీసుకోవాల్సిన నివారణ చర్యలపై వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఆశా కార్యకర్తలతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి గర్భిణీని గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లోనే నమోదు చేయాలని, కనీసం నాలుగు విడతలుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు అందించడంతోపాటు రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రమాదకర గర్భధారణలను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, జిల్లాలో మాతృ, శిశు మరణాలు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ కుమారస్వామి, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణశ్రీ, వైద్య నిపుణులు, నర్సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్‌తో కలిసి జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, సన్నద్ధతపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. శిబిరాల నిర్వహణపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించడంతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుల నమోదు

పథకం కోసం మొబైల్ యాప్‌తో పాటు వెబ్ పోర్టల్ అందుబాటులో ఉన్నందున కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ తదితర సాంకేతిక సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. శిబిరాలకు వచ్చే ప్రజలకు కూర్చునేందుకు కుర్చీలు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ పథకానికి భౌతిక దరఖాస్తు పత్రాలు అవసరం లేదని, రేషన్ కార్డు వివరాల ఆధారంగా మొబైల్ యాప్ లేదా వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తే దరఖాస్తు ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేశారు.

దరఖాస్తుల నమోదులో తప్పులు ఉండకూడదు

బీమా పొందే వ్యక్తి పేరు, నామినీ వివరాలు సహా అన్ని వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తు పూర్తయిన అనంతరం అప్లికేషన్ నంబర్, లబ్ధిదారుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి వారి సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.శిబిరాలకు సమీపంలోని మీ సేవ కేంద్రాల సేవలను కూడా వినియోగించుకోవాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో యాదయ్య, సీపీఓ హరికృష్ణ, డీఆర్డీవో ఉమాదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 20-11-2026

ఆదివాసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలి

ఎస్టీ కమిషన్‌లో ఏజెన్సీ ఆదివాసీలకే చైర్మన్, సభ్యుల పదవులు కల్పించాలి

ఆధార్ సొసైటీ జాతీయ ప్రధాన కార్యదర్శి జేజే రాంబాబు వినతి



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19: తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఆధార్ సొసైటీ డిమాండ్ చేసింది. రాబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా గిరిజనులకు కేటాయించిన అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను పెంచాలని కోరింది. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర గిరిజన కమిషన్‌లో చైర్మన్, సభ్యుల పదవులను ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన స్థానిక ఆదివాసీలకే ప్రాధాన్యతనిస్తూ కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆధార్ సొసైటీ జాతీయ ప్రధాన కార్యదర్శి జేజే రాంబాబు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గాల పునర్విభజనలో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించాలి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 12 శాసనసభ స్థానాలు, 2 పార్లమెంట్ స్థానాలు ఉండగా, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో కేవలం 8 శాసనసభ స్థానాలు, 2 పార్లమెంట్ స్థానాలు మాత్రమే ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2002 తర్వాత ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన జనాభా గణనీయంగా పెరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో సుమారు 14 శాతం ఉన్న ఐదవ షెడ్యూల్ ప్రాంతాలను కూడా నియోజకవర్గాల పునర్విభజనలో పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కేవలం జనాభా ప్రాతిపదికనే కాకుండా గిరిజన ప్రాంతాల భౌగోళిక విస్తీర్ణం, ప్రత్యేక పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పార్లమెంట్ స్థానాలను 2 నుంచి 3కు, శాసనసభ స్థానాలను 8 నుంచి 14కు పెంచాలని ప్రతిపాదించారు.

ప్రతిపాదిత పార్లమెంట్ నియోజకవర్గాలు:

1. భద్రాచలం 2. ఏటూరునాగారం 3. ఉట్నూరు

ప్రతిపాదిత శాసనసభ నియోజకవర్గాలు:

1. బోథ్ 2. ఖానాపూర్ 3. ఆసిఫాబాద్ 4. ఉట్నూరు 5. జైనూర్
6. ఏటూరునాగారం 7. మణుగూరు 8. భద్రాచలం 9. అశ్వారావుపేట 10. లక్ష్మీదేవిపల్లి 11. ఏనుకూరు 12. గుండాల
13. ఎల్లందు 14. అమ్రాబాద్

గిరిజన కమిషన్‌లో స్థానిక ఆదివాసీలకే అవకాశం కల్పించాలి

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న గిరిజన కమిషన్‌లో చైర్మన్, సభ్యులుగా ఏజెన్సీ ప్రాంతాల్లోనే పుట్టి పెరిగి, ప్రస్తుతం అక్కడే నివసిస్తున్న స్థానిక ఆదివాసీ కుటుంబాలకు చెందిన వారికి ప్రాధాన్యత కల్పించాలని ఆధార్ సొసైటీ కోరింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల హక్కుల పరిరక్షణ, గిరిజన భూముల సమస్యలు, ఆదివాసీ సంస్కృతి, పంచాయతీలకు విస్తరించిన షెడ్యూల్ ప్రాంతాల చట్టంపై ప్రత్యక్ష అనుభవం, పూర్తి అవగాహన ఉన్నవారినే ఈ పదవులకు నియమించాలని విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రస్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

గిరిజన జనాభా, భౌగోళిక విస్తీర్ణం, ఏజెన్సీ ప్రాంతాల పరిస్థితులపై కచ్చితమైన సమాచారాన్ని సేకరించేందుకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరింది. ఈ కమిటీలో గిరిజన సమగ్రాభివృద్ధి సంస్థల్లో పనిచేసిన పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారులు, పదవీ విరమణ పొందిన ఆదివాసీ ఉద్యోగులు, గిరిజన సమాజంపై అవగాహన కలిగిన నిపుణులకు స్థానం కల్పించాలని సూచించింది. ఈ కమిటీ రూపొందించిన సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నియోజకవర్గాల పునర్విభజన కమిషన్‌కు పంపించాలని కోరింది. ఆదివాసీల భూమి, సంస్కృతి, సంప్రదాయాలు, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆధార్ సొసైటీ జాతీయ ప్రధాన కార్యదర్శి జేజే రాంబాబు ప్రభుత్వాలను కోరారు.



పాపిరెడ్డినగర్‌లో
జీఓ 58, 59పై అవగాహన కార్యక్రమం
కాలనీవాసులకు వివరాలు వెల్లడించిన ఎమ్మార్వో



కూకట్ పల్లి, నవంబర్ (క్రైమ్ మిర్రర్): పాపిరెడ్డినగర్‌లో జీఓ నంబర్ 58, 59కు సంబంధించిన వివరాలను ఎమ్మార్వో కాలనీవాసులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలు, జీఓల ద్వారా కలిగే ప్రయోజనాలు, వాటికి సంబంధించిన నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాలనీవాసులు తమ సందేహాలను ఎమ్మార్వో దృష్టికి తీసుకురాగా, వాటిపై ఆయన స్పష్టతనిచ్చారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, సంబంధిత ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత్ రెడ్డి, సిహెచ.రామకృష్ణారెడ్డి ఎ.ప్రభాకర్. శంకర్ రెడ్డి, డి రామ్ రెడ్డి,ఎస్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి,వి. ఆంజనేయులు, లక్ష్మణ,కే. యాదగిరి, మల్లేష్ మేస్త్రి, రాజిరెడ్డి, గోపాల్, మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్ ఫ్లైఓవర్ వద్ద ఇందిరా గాంధీ జయంతి వేడుకలు
కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



బాలానగర్, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్): మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు క్రాంతి కుమార్ తో పాటు రాజు, ముదిరాజ్, నర్సింహారావు, ఎం. రాము, జి. జ్యోతి, ఎ.కె. అహ్మద్, ఫిరోజ్, కె. రాజ్ కుమార్, రవూఫ్ కుమార్, రవి, రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మహా నాయకురాలికి ఘన నివాళులు అర్పించి, దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మీడియా చైర్మన్‌గా చాకలి శైలేందర్



కూకట్ పల్లి, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మీడియా చైర్మన్‌గా పార్టీ సీనియర్ నేత చాకలి శైలేందర్ నియమితులయ్యారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్ బి.వి. గురువారం ఒక అధికారిక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలో పార్టీ సంస్థాగత వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి శైలేందర్ అందిస్తున్న నిరంతర సేవలను శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. హైదరాబాద్‌కు చెందిన చాకలి శైలేందర్, ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐ వై సి) ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీలో పలు కీలక పదవులను చేపట్టారని, గతంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్‌లో చురుకైన పాత్ర పోషించడమే కాకుండా, రాహుల్ గాంధీ చేపట్టిన చారిత్రాత్మక 'భారత్ జోడో యాత్ర'లోనూ ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. అంతేకాకుండా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంలో తనవంతు ముఖ్య భూమిక పోషించారని. పార్టీ కోసం శైలేందర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా..
83 కుటుంబాలకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్!
రూ.83.09 లక్షల ఆర్థిక సహాయం అందజేత
లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్) : పేదింటి ఆడపడుచుల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని పీఏసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు, వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపడంలో ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కూకట్‌పల్లి మండల పరిధిలోని వివేకానంద నగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర నగర్ డివిజన్లకు చెందిన 83 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన మొత్తం రూ.83,09,628 (ఎనభై మూడు లక్షల తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయల) ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, కూకట్‌పల్లి వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలు ఆర్థిక ఇబ్బందులకు కారణం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక చేయూత పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని, ఆడపిల్లల వివాహాలను గౌరవప్రదంగా నిర్వహించుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. సంక్షేమ పథకాల ఫలాలు సమాజంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఒకేసారి 83 మంది లబ్ధిదారులకు రూ.83 లక్షలకు పైగా ఆర్థిక సహాయం అందడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచిన ప్రభుత్వానికి, సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

సిరిమల్లె కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో, మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్ డివిజన్ 122 పరిధిలోని సిరిమల్లె కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. కాలనీలో రహదారి సమస్యను పరిష్కరించేందుకు ఈ పనులు చేపట్టడంతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలగనుంది. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిని నాయకులు గోకరి సురేష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు. తమ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



భారతరత్న ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ
దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం
ఘనంగా నివాళులర్పించిన భరత్ నగర్ కాలనీ వాసులు

కూకట్ పల్లి, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్) : భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను గురువారం భరత్ నగర్ కాలనీలో భరత్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, వ్యవసాయ రంగం బలోపేతం, జాతీయ సమగ్రత, దేశ ఐక్యత కోసం ఆమె చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని దేశాన్ని ముందుకు నడిపించిన ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని గుర్తుచేశారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, నాగేశ్వరరావు, బాబు రాజు, రాంబాబు, శీను, పెద్దబాబు, డేవిడ్, భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మధుసూదన్, ఆలయ కమిటీ చైర్మన్ మూర్తి, భిక్షపతి గౌడ్, మణెమ్మ, కవిత, కాలనీ పెద్దలు రత్నారావు, కాశీ విశ్వనాథం, శేషగిరిరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళలు, స్థానిక నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందించిన సర్పంచ్ గడ్డం వెంకటయ్య

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని వీరంపల్లి గ్రామంలో సర్పంచ్ గడ్డం వెంకటయ్య గురువారం నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో లబ్ధిదారులకు చేయూత పెన్షన్ పత్రాలను అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి శాంతా మొగులయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీలత, శ్రీశైలం, మోత్కూర్ కిష్టమ్మ, బక్కని వెంకటమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళి పటేల్, జీ రమేష్, నక్క నరసింహులు, పెద్ద బాలయ్య, ఎన్ మొగులయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జంబు వెంకటయ్య, గ్రామస్తులు నూతన చేయూత పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 20-11-2026
7

ఆలయాల్లో చోరీ కేసును ఛేదించిన అశ్వాపురం పోలీసులు

ముగ్గురు నిందితుల అరెస్ట్.. రూ.7.54 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓం శక్తి ఆలయం, సాయిబాబా ఆలయాల్లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం డిఎస్పి / ఇన్‌చార్జ్ మణుగూరు డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు.ఈ నెల 12, 13 తేదీల మధ్య అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయాల తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని మూడు బంగారు పుస్తెల తాళ్లను (105 గ్రాములు), వెండి కిరీటాలు, చేతులు, పాదాలు, శఠగోపం తదితర వెండి వస్తువులను దొంగిలించారు. మొత్తం 7 కిలోల 900 గ్రాముల వెండి వస్తువులతో పాటు బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.7,54,000 ఉంటుందని ఆలయ సూపర్‌వైజర్ రామకృష్ణన్ సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, డిఎస్పి పర్యవేక్షణలో సిసిఎస్ బృందం, అశ్వాపురం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం గొల్లగూడెం శివారులోని సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు అశ్వాపురంలోని ఓం శక్తి, సాయిబాబా ఆలయాల్లో చోరీకి పాల్పడినట్లు అంగీకరించారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు. అరెస్టయిన నిందితులు షేక్ జానీ ఏ జానీ షరీఫ్ -- నవభారత్, పాల్వంచ (స్వస్థలం: రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ మండలం); సప్కా కాంతారావు -- కమ్మరిగూడెం గ్రామం, వేలేరుపాడు మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; ఊర లింగయ్య -- కొత్తపేట గ్రామం, కేతపల్లి మండలం, నల్గొండ జిల్లా.విచారణలో భాగంగా నిందితుల గత నేర చరిత్రను పరిశీలించగా, షేక్ జానీపై 11, సప్కా కాంతారావుపై 14, ఊర లింగయ్యపై 8 చోరీ కేసులు ఉన్నట్లు వెల్లడైంది. అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును రికవరీ చేసిన అశ్వాపురం పోలీస్ సిబ్బంది, సిసిఎస్ బృందాన్ని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.



భీమారం సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలి

వంశీకృష్ణకు కాంగ్రెస్ నాయకుల వినతి

త్వరలోనే పాఠశాలను సందర్శించి సమస్యలు పరిష్కరిస్తానని ఎంపీ హామీ

భీమారం, నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్): భీమారం మండల సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉష్కమల్ల పున్నం చందు ఆధ్వర్యంలో నాయకులు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని వారు కోరారు. ముఖ్యంగా మండలంలోని ప్రధాన విద్యాసంస్థ అయిన 'పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ భీమారం' ప్రభుత్వ పాఠశాల ప్రస్తుత స్థితిగతులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయకుల వినతిపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ సానుకూలంగా స్పందించారు. భీమారం మండల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. త్వరలోనే స్వయంగా పీఎం శ్రీ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాంపూర్ సర్పంచ్ చెగొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల సురేష్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నమోళ్ల అశోక్, నాయకులు మంచాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.రి

ఘనంగా ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు

పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు



వనపర్తి నవంబర్ 19 క్రైమ్ మిర్రర్: భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

పేద ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేసిన ఇందిరమ్మ

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. 'గరీబీ హటావో' నినాదంతో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని, బ్యాంకుల జాతీయీకరణ ద్వారా సామాన్య ప్రజలకు ఆర్థిక సేవలు చేరువ చేశారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ఆమె పోషించిన పాత్ర, చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాపార్ల రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటేష్ సాగర్, రాములు యాదవ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు శివసాయి, జములమ్మ, మాజీ డైరెక్టర్లు రామన్ గౌడ్, నరసింహ నాయుడు, రాములు, మండల యూత్ అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, తోకల సత్యం, షకీల్, యుగేందర్ రెడ్డి, చెలిమిళ్ల శివ, మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు, రాజు, తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా.. అవినాష్ భూమన్న

జైపూర్ జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



జైపూర్ నవంబర్ 19 (క్రైమ్ మిర్రర్) : టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దుస్స అవినాష్ భూమన్నను జైపూర్ జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా భూమన్న ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జైపూర్ మండల జర్నలిస్టులకు గర్వకారణమన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో కృషి చేయాలని ఆకాంక్షించారు. మండల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. అనంతరం అవినాష్ భూమన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, జైపూర్ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జేఏసీతో కలిసి పనిచేస్తానని అన్నారు .జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, ప్రెస్ భవనం వంటి సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ జర్నలిస్టు జేఏసీ ఉపాధ్యక్షులు సోదారి దుర్గాప్రసాద్, గోదారి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి వేముల శ్రవణ్‌కుమార్, కో-కన్వీనర్ తాళ్లపల్లి రమేష్‌గౌడ్, కోశాధికారి గురునాథం బాలరాజుగౌడ్, ఈసీ సభ్యులు గంగాధరి రాజన్న, కాశిపేట సతీష్‌తో పాటు మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు, జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేవలం రూ.20తో రూ.2 లక్షల ప్రమాద బీమా



ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనపై మణికొండలో విస్తృత అవగాహన కార్యక్రమం

ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

బ్యాంకు అధికారుల సూచన

గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రమాదాలు ఎప్పుడు, ఎలా సంభవిస్తాయో ఎవరూ ఊహించలేరు. ప్రమాదవశాత్తు ప్రాణనష్టం లేదా అంగవైకల్యం సంభవించినప్పుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మణికొండలో యూనియన్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది మణికొండలోని వివిధ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలకు ప్రమాద బీమా పథకం ప్రయోజనాలను వివరించారు. సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లించడం ద్వారా రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం లేదా పూర్తి శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే రూ.2 లక్షలు, పాక్షిక శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే రూ.1 లక్ష బీమా పరిహారం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. తక్కువ ప్రీమియంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ప్రమాద బీమా రక్షణ కల్పించే ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు, చిరు వ్యాపారులు, రోజువారీ కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు ఇలాంటి బీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు బ్యాంకులను సంప్రదించి పథకంలో నమోదు చేసుకోవాలని, బీమా ప్రయోజనాలు పొందేందుకు అవసరమైన వివరాలు, నిబంధనలను తెలుసుకోవాలని బ్యాంకు సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, నెక్నాంపూర్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ప్రభావతి, మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సావిత్రి తదితరులతో పాటు యూనియన్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.



ట్రావెల్స్ బస్సును వెనుక నుంచి ఢీకొట్టిన లారీ

పలువురికి గాయాలు.. పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

వెంటనే స్పందించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన పోలీసులు



వనపర్తి నవంబర్ 19 క్రైమ్ మిర్రర్: పెబ్బేరు మండలం రంగాపురం సమీపంలోని బీచుపల్లి--రంగాపురం మధ్య బ్రిడ్జిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. మినీ ట్రావెల్స్ బస్సును వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు గాయపడ్డారు.కర్నూలులో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను పెబ్బేరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.సమాచారం అందుకున్న పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తన సిబ్బందితో కలిసి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు.ఈ ప్రమాదంలో ఎవరికీ పెద్దగా గాయాలు కాలేదని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు. పోలీసులు సకాలంలో స్పందించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

ఘనంగా భారత మహిళా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత తొలి మహిళా ప్రధాని కీర్తిశేషులు ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఎంతోమంది పేద ప్రజల గురించి ఆలోచన చేసి గరీబ్ హటావో అనే నినాదంతో పేదల గురించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని వారు తెలిపారు. ఎస్సీ ఎస్టీ ప్రజల గురించి అసైన్స్ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు భూములు పంచిపెట్టారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బొలుసని భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ల్యాగల లాలు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మోత్కూరి వెంకటేష్, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్, రాంపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శంభీపూర్ రాజు నివాసంలో అయ్యప్ప పూజ...పాల్గొన్న యువ నాయకులు.....

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: శాసనమండలి సభ్యులు (ఏమ్మెల్సీ) శంభీపూర్ రాజు నివాసంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో ఈరన్ వెంకటేష్, జ్ఞానేశ్వర్, ప్రవీణ్, గణేష్, రాకేష్, సిద్ధు, నిక్కి తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 శుక్రవారం 20-11-2026

మోడిఫైడ్ సైలెన్సర్‌తో హల్‌చల్..

రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనం సీజ్

ప్రమాదకరంగా నడిపిన వాహనదారుడిపై ట్రాఫిక్ పోలీసుల చర్యలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): మోడిఫైడ్ సైలెన్సర్లతో భారీ శబ్దాలు చేస్తూ, అతివేగంగా వాహనాలు నడిపే వారిపై రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మోడిఫైడ్ సైలెన్సర్ అమర్చిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో ఆరాంఘర్ ఎక్స్‌రోడ్స్ వద్ద టిజి216007 నంబర్ గల రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనం అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తూ భారీ శబ్దాలు చేస్తోంది. వాహనానికి మోడిఫైడ్ సైలెన్సర్ అమర్చడంతో పరిసర ప్రాంతాల్లో శబ్ద కాలుష్యం ఏర్పడింది. దీనిని గుర్తించిన ట్రాఫిక్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై అన్ని ట్రాఫిక్ పాయింట్లకు సమాచారం అందించారు. దీంతో డెయిరీ ఫామ్ వద్ద పిల్లర్ నంబర్ 215 సమీపంలో వాహనాన్ని అడ్డుకున్నారు. రాత్రి 9.43 గంటల సమయంలో వాహనదారుడిపై ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు ఉల్లంఘనల కింద చర్యలు తీసుకున్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ప్రమాదకరంగా వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ వెంట లేకపోవడం, అధిక వేగం, చెల్లుబాటు అయ్యే



ఇన్సూరెన్స్ లేకపోవడం, మోడిఫైడ్ సైలెన్సర్‌తో శబ్ద కాలుష్యానికి కారణమవడం, రియర్ వ్యూ మిర్రర్ లేకపోవడం, పోలీసుల చట్టబద్ధమైన ఆదేశాలను పాటించకపోవడం వంటి ఉల్లంఘనలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. మోడిఫైడ్ సైలెన్సర్‌ను తొలగించి కంపెనీ నుంచి వచ్చిన అసలు సైలెన్సర్‌ను తిరిగి అమర్చుకోవాలని పోలీసులు వాహనదారుడికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో నవంబర్ 19న వాహనదారుడు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు హాజరై మోడిఫైడ్ సైలెన్సర్‌ను తొలగించి, దాని స్థానంలో కంపెనీ అమర్చిన ఒరిజినల్ సైలెన్సర్‌ను బిగించాడు.

స్టంట్లు, ర్యాష్ డ్రైవింగ్‌పై నిఘా

ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. మోడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించడం, ప్రమాదకర స్టంట్లు చేయడం, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, మన్‌మోహన్ సింగ్ ఫ్లైఓవర్ కింద ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉన్నతాధికారులు, హైదరాబాద్ ట్రాఫిక్-××× డీసీపీ ఆదేశాల మేరకు రాత్రి వేళల్లో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిరంతరం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మోడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించే వాహనాలు, ప్రమాదకర డ్రైవింగ్, స్టంట్లకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే శబ్ద కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు రహదారి భద్రతను కాపాడటమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

అయ్యప్ప సన్నిధానానికి చేరుకున్న అల్లం శ్రీనివాస్ రెడ్డి మహా పాదయాత్ర

కార్తీక్ రెడ్డి విజయం కోసం సాగిన అకుంఠిత దీక్ష.. అయ్యప్ప స్వామిని దర్శించుకున్న గురుస్వామి!

సంకల్పం నెరవేరేలా స్వామివారికి ప్రత్యేక మొక్కులు.. అజీజ్ నగర్ నుండి శబరిమల వరకు దిగ్విజయంగా సాగిన యాత్ర!

అభిమాని దీక్షకు చలించిన కార్తీక్ రెడ్డి..

గురుస్వామి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలతో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు





గండిపేట(క్రైమ్ మిర్రర్): తమ అభిమాన నాయకుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి తనయుడు, బీఆర్ఎస్ నేత, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రానున్న ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ, తెలంగాణ రాష్ట్ర అయ్యప్ప స్వామి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, 20వ పడి పాదయాత్ర గురుస్వామి అల్లం శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన మహా పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. ?అక్టోబర్ 12న మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ జైశ్రీరామ్ శబరిమల మహా పాదయాత్ర, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సుదీర్ఘ ప్రయాణం అనంతరం పవిత్ర శబరిమల క్షేత్రానికి చేరుకుంది. అక్కడ గురుస్వామి అల్లం శ్రీనివాస్ రెడ్డి ఇరుముడితో పదునెట్టాంబడి ఎక్కి, సన్నిధానంలో కొలువై ఉన్న శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్పందిస్తూ, తనపై ఉన్న అచంచలమైన అభిమానంతో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని కాలినడకన శబరిమల చేరుకున్న గురుస్వామి అల్లం శ్రీనివాస్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, అభిమానుల ఆశీస్సులు మరియు ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు తనకు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. ?నాయకుడి రాజకీయ భవిష్యత్తు కోసం ఆధ్యాత్మిక దీక్షతో కాలినడకన శబరిమల చేరుకున్న శ్రీనివాస్ రెడ్డి అంకితభావాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అయ్యప్ప భక్తులు ఘనంగా అభినందిస్తున్నారు. స్వామివారి దయతో ఆయన సంకల్పం తప్పక నెరవేరుతుందని భక్తులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

అప్పచెరువు భూమిలో కంచె వేసేందుకు యత్నం.. అడ్డుకున్న గ్రామస్తులు





గండిపేట(క్రైమ్ మిర్రర్): గగన్‌పహాడ్ పరిధిలోని సర్వే నంబర్ 90లో ఉన్న అప్పచెరువు భూమిలో కంచె ఏర్పాటు చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించగా గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి, సూరెడ్డి వినయ్ రెడ్డి, లక్ష్మణ్, శివ, శీను, సాయికిరణ్, తోప్ మంజు తదితరులు గ్రామస్తులతో కలిసి కంచె వేసే ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. అప్పచెరువు సర్వే నంబర్ 90లోని భూమి తమదేనంటూ ముగ్గురు, నలుగురు వ్యక్తులతో పాటు ఓ పరిశ్రమ యజమాని అక్కడికి వచ్చి కంచె వేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అభ్యంతరం వ్యక్తం చేశారు. చెరువు భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా కంచె ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నిస్తూ పనులను అడ్డుకున్నారు. అప్పచెరువు పరిధిలోని ఫుల్ ట్యాంక్ లెవల్ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేశారు. చెరువుల పరిధిలోని భూములు క్రమంగా ఆక్రమణలకు గురైతే భవిష్యత్తులో వర్షపు నీటి నిల్వకు, నీటి ప్రవాహానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 90లో సమగ్ర భూ సర్వే నిర్వహించి అప్పచెరువు అసలు విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ పరిధి, ప్రభుత్వ భూముల హద్దులను అధికారికంగా గుర్తించాలని కోరారు. సర్వే పూర్తయ్యే వరకు అక్కడ ఎలాంటి కంచెలు, నిర్మాణాలు చేపట్టకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు గ్రామానికి చెందిన సహజ సంపద అని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించేందుకు చేసే ప్రయత్నాలను సహించబోమని గ్రామస్తులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం గ్రామ ప్రజలంతా ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. చెరువులు మన గ్రామ సంపద.. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అధికారులు ఇప్పటికైనా స్పందించి అప్పచెరువు భూములపై సమగ్ర సర్వే నిర్వహించి ఆక్రమణల ఆరోపణలపై వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నివాళులు..

అర్హులకు చేయూత పెన్షన్ల పంపిణీ

నర్కుడ గ్రామంలో వితంతు, దివ్యాంగులకు మంజూరు పత్రాలు అందజేసిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్




గండిపేట్‌క్రైమ్ మిర్రర్: భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన అర్హులైన వితంతు, దివ్యాంగుల చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. సమాజంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వితంతువులు, దివ్యాంగులకు అందించే చేయూత పింఛన్లు వారి జీవనానికి ఆర్థిక భరోసాగా నిలుస్తాయని, ఆర్థిక ఇబ్బందులను కొంతమేర అధిగమించేందుకు దోహదపడతాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ పంచాయతీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీరటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రంజిత్, వార్డు సభ్యులు చౌట రాజు, కనకమామిడి విష్ణు, బూరుకుంట నాగరాజు, పర్వతం వినోద్, నాయకులు తొంట అశోక్, లింగం నవీన్, గూడెపు లక్ష్మణ్, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

100 మందికి పైగా హాజరయ్యే వేడుకలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, రెస్టారెంట్ల నిర్వాహకులకు మున్సిపల్ అధికారుల హెచ్చరిక

గండిపేట్‌క్రైమ్ మిర్రర్: వంద మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు, వేడుకలు, సమావేశాల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు కమిషనర్ ఆదేశాల ప్రకారం నార్సింగి సర్కిల్--45 పరిధిలోని ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, రెస్టారెంట్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థల నిర్వాహకులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 100 మందికి పైగా హాజరయ్యే ఏ కార్యక్రమమైనా నిర్వహించాలంటే కనీసం మూడు పని దినాల ముందుగానే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యక్రమ సమాచార పోర్టల్ ద్వారా సంబంధిత స్థానిక సంస్థకు ముందస్తు సమాచారం అందించడం తప్పనిసరి అని అధికారులు వివరించారు. వివాహాలు, శుభకార్యాలు, పార్టీలు, ఇతర సామూహిక వేడుకల నిర్వహణలో ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. కార్యక్రమాల నిర్వహణ సమయంలో పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్న నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు ఇతర వ్యర్థాలను నిర్దేశిత విభాగాల ప్రకారం వేర్వేరుగా





సేకరించాలని సూచించారు. అనంతరం వేరు చేసిన చెత్తను అధీకృత చెత్త సేకరణ ఏజెన్సీలకు మాత్రమే అప్పగించాలని స్పష్టం చేశారు. చెత్త సేకరణ, రవాణా, శాస్త్రీయ పద్ధతిలో పారవేతకు నిర్వాహకులే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్‌లోని మార్గదర్శకాలను ప్రతి నిర్వాహకుడు తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనల అమలుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉంటుందని, ఉల్లంఘనలకు పాల్పడే సంస్థలు, నిర్వాహకులపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన సమావేశానికి ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, రెస్టారెంట్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల నిర్వాహకులు, ప్రతినిధులు హాజరయ్యారు. నార్సింగి సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, వ్యర్థాల సమస్యను నియంత్రించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పారిశుధ్య పరిరక్షణకు నిర్వాహకులందరూ సహకరించాలని కోరారు.

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం



గండిపేట(క్రైమ్ మిర్రర్): యువతి అదృశ్యమైన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైలార్‌దేవ్‌పల్లి బృందావన్ కాలనీకి చెందిన గుడిసెల రంగమ్మ, తిరుపతి దంపతుల కుమార్తె అరుణ (24) రాఘవేంద్ర ఆసుపత్రిలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 17వ తేదీ ఉదయం 9 గంటలకు విధులకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో తల్లి ఫోన్ చేయగా, కాలేజీకి హాల్ టికెట్ తీసుకోవడానికి వెళ్లానని చెప్పింది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు తల్లి మరోసారి ఫోన్ చేయగా, గత మూడు నెలలుగా తిరుపతికి చెందిన జ్యోతిష్ రాజ్ అనే యువకుడితో ప్రేమలో ఉన్నానని, అతడిని కలవడానికి వెళ్తున్నానని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లి గుడిసెల రంగమ్మ నవంబర్ 18న మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యువతి అదృశ్యంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఇందిరాగాంధీ ఆశయాలు నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం

రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి.. బుద్వేల్ చౌరస్తాలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు





గండిపేట(క్రైమ్ మిర్రర్): భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్వేల్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ 1917 నవంబర్ 19న జన్మించారని, చిన్నతనం నుంచే స్వాతంత్ర్య ఉద్యమ వాతావరణంలో పెరిగి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. 1966లో భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశానికి నాయకత్వం వహించారని తెలిపారు. భారతదేశ చరిత్రలో తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ ప్రత్యేక గుర్తింపు పొందారని, ఆమె రాజకీయ ప్రస్థానం మహిళా శక్తికి, నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రావడానికి, ఉన్నతమైన నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఇందిరాగాంధీ జీవితం ఒక చారిత్రక ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. దేశ రాజకీయాల్లో ఆమె అందించిన సేవలు, నాయకత్వ పటిమ, ధైర్యసాహసాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. నేటి యువత, ముఖ్యంగా మహిళలు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కోరని బాలరాజు, ప్రభాకర్ రెడ్డి, రగడంపల్లి శ్రవణ్, మహ్మద్ నయీం, ముడుమాల శ్రీకాంత్, బద్దం శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ, మోహన్ రావు, కోరని సదానంద్, కోరని కుమార్, సిరాజ్, టీ. అనంతయ్య, పెండ్యాల శ్రీధర్, మంగళరం శ్రీనివాస్, నరసింహ, అమర్నాథ్, పతియార నరసింహ, ప్రవీణ్, చెరుకుల రవి, రమేష్, మసూద్ పటేల్, వినోద్ చారి, మహిళా నాయకులు ఝాన్సీ రెడ్డి, అంశమ్మ, ఝాన్సీ, యువజన నాయకుడు మనోహర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యసాహసాలు, పోరాట పటిమ, దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీనివాస్ పిలుపునిచ్చారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీనివాస్ వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటం, త్యాగం, తెగువకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక తదితర అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు యువత ప్రాధాన్యత ఇవ్వాలని, సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో చైతన్యం, దేశభక్తి, సామాజిక స్పృహను పెంపొందించడమే తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, రాజేంద్రనగర్ మండల కమిటీ నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గొంతు ఇన్ఫెక్షన్‌కు చికిత్స కోసం వెళ్లి.. విగతజీవిగా ఇంటికి

టీఆర్జీ ఆసుపత్రిలో వ్యక్తి మృతి.. ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన..




గండిపేట(క్రైమ్ మిర్రర్): స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృత్యువాత పడిన ఘటన దుర్గానగర్‌లోని టీఆర్జీ ఆసుపత్రిలో కలకలం రేపింది. గొంతు ఇన్ఫెక్షన్‌తో వైద్యం చేయించుకునేందుకు వెళ్లిన వ్యక్తి ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి సంభవించిందని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. జల్‌పల్లికి చెందిన జగన్ (38) శుక్రవారం ఉదయం గొంతు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ చికిత్స నిమిత్తం దుర్గానగర్‌లోని టీఆర్జీ ఆసుపత్రికి వెళ్లాడు. ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్న సమయంలో ఆయనకు అధిక రక్తపోటుతో పాటు గుండె నొప్పి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో పరిస్థితి విషమించి జగన్ మృతి చెందాడు. అయితే సాధారణ గొంతు ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తి మృతి చెందడంపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు సరైన సమయంలో తగిన చికిత్స అందించకపోవడం వల్లే తమ కుటుంబ సభ్యుడిని కోల్పోయామని ఆరోపించారు. ఆసుపత్రి యాజమాన్యం సమాధానం చెప్పాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతుడి సోదరుడు యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

శంభీపూర్ రాజు నివాసంలో అయ్యప్ప పూజ...

పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు.....

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: శాసనమండలి సభ్యులు (ఏమ్మెల్సీ) శంభీపూర్ రాజు నివాసంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా , ఉమ్మడి మాదాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ లు తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.





భారత్ సమ్మిట్ వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్.!

ఇటలీ నేత వ్యాఖ్యలను నిరసిస్తూ మహేశ్వరం డీసీపీకి వినతి...

రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్

రంగారెడ్డి బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫిర్యాదు...!

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భారత్ సమ్మిట్ లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడిన ఇటలీ నేత వ్యాఖ్యలను నిరసిస్తూ, మహేశ్వరం జోన్ డీసీపీకి భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, భారత్ సమ్మిట్ లో చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈరోజు ఫ్యూచర్ సిటీ సీపీ అందుబాటులో లేకపోవడంతో మహేశ్వరం డీసీపీకి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు.ఒక ఇటలీ వ్యక్తి భారతదేశాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతుంటే, రాహుల్ గాంధీ నవ్వుతూ హేళన చేసే విధంగా ఉన్నారని ఆరోపించారు. వీటిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా శాఖ తరపున మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, శంకర్ రెడ్డి, హేమలత రాజు, మల్లారెడ్డి, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూత

హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయిందంటూ కేసీఆర్ ఆవేదన

మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయం నుంచి విద్యాసాగర్‌తో తనకు ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. “వరంగల్ కేంద్రంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యాసాగర్ మరణంతో తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయింది” అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వరంగల్ వేదికగా సాగిన పోరాటాల్లో, ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని గుర్తుచేశారు.అచ్చా విద్యాసాగర్ మృతి పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి, పార్టీకి విద్యాసాగర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మరణం పార్టీకి, ఉద్యమకారులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉద్యమ కాలం నుంచి నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నేత విద్యాసాగర్ మృతితో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కాటేదాన్--మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాటేదాన్--మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా నగర్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టీ. ప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ ప్రధానిగా ఇందిరాగాంధీ దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి, దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆమె ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచే ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టీ. ప్రేమ్ గౌడ్, సోమ శ్రీనివాస్ గుప్తా, బొల్లా వెంకటేష్ నేత, సుధాకర్ బాస శ్రీనివాస్ నేత, జగదీష్, కల్లెం లక్ష్మారెడ్డి, యాంజల మహేష్ రాజు నేత, సోమా సందీప్ గుప్తా, కోట పవన్ కుమార్ నేత,యాంజల శేఖర్ నేత, బండారు యాదగిరి నేత, ఎల్లప్ప, ఆంజనేయులు, రాయుడు, అనిల్, గౌస్ భాయ్, లావణ్య, శరణమ్మ, అశ్విని, మానస, అన్నపూర్ణ, సుగుణమ్మ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

12 గంటల్లోనే కిడ్నాప్ కేసు ఛేదింపు.. చిన్నారి అక్షిత సురక్షితం

ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు.. మెదక్ జిల్లా నర్సిఖేడ్‌లో నిందితురాలి అరెస్ట్





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 19: అమీన్‌పూర్‌లో రెండున్నరేళ్ల చిన్నారి అక్షిత కిడ్నాప్ కేసును పోలీసులు కేవలం 12 గంటల్లోనే ఛేదించారు. ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి మెదక్ జిల్లా నర్సిఖేడ్ గ్రామంలో నిందితురాలు గంగామణి (44)ని అరెస్ట్ చేశారు. ఆమె వద్ద ఉన్న చిన్నారి అక్షితను సురక్షితంగా రక్షించి తల్లికి అప్పగించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్‌లో నివాసముంటున్న ఎరుకల సరిత ఈ నెల 18న సమీపంలోని టిఫిన్ సెంటర్‌కు పనికి వెళ్లింది. ఈ క్రమంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇంటి వద్ద ఉన్న ఆమె రెండున్నరేళ్ల కుమార్తె అక్షిత కనిపించకుండా పోయింది. దీంతో ఆందోళనకు గురైన తల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు అమీన్‌పూర్, చందానగర్, పటాన్‌చెరు పోలీసులతో పాటు ఎస్ఓటీ బృందాలను రంగంలోకి దించారు. మొత్తం 25 మంది పోలీసులతో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాల దృశ్యాలు, ఇతర ఆధారాలను పరిశీలించగా ఓ మహిళ చిన్నారిని తీసుకెళ్లినట్లు గుర్తించారు. దర్యాప్తులో నిందితురాలు మెదక్ జిల్లాకు చెందిన మహిళగా నిర్ధారించారు.మెదక్ టౌన్ పోలీసుల సహకారంతో నర్సిఖేడ్ గ్రామంలో గాలింపు చేపట్టి గంగామణి (44)ని అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద ఉన్న చిన్నారి అక్షితను సురక్షితంగా రక్షించి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కేవలం 12 గంటల్లోనే కిడ్నాప్ కేసును ఛేదించి చిన్నారిని క్షేమంగా తల్లికి అప్పగించిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శుక్రవారం 20-11-2026

నానక్‌రామ్‌గూడలో భారీ అగ్నిప్రమాదం

పసిఫికా హిల్‌క్రెస్ట్ అపార్ట్‌మెంట్‌లో ఎగసిపడిన మంటలు, ఎనిమిది అంతస్తులకు వ్యాప్తి

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని పసిఫికా హిల్‌క్రెస్ట్ బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్‌లో గురువారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పన్నెండో అంతస్తులోని ఒక ఫ్లాట్ బాత్‌రూమ్‌లో గీజర్ వద్ద తలెత్తిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ రావడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై బయటకు పరుగులు తీయడంతో పెను ప్రాణనష్టం తప్పింది. అయితే తొలుత ఒక ఫ్లాట్‌కే పరిమితమైన మంటలు ఏసీ పైపుల మార్గం ద్వారా వేగంగా ఇతర అంతస్తులకు పాకడంతో ఎనిమిది అంతస్తుల పరిధిలోని పన్నెండు ఫ్లాట్లకు మంటలు, పొగ తీవ్రంగా వ్యాపించాయి. అపార్ట్‌మెంట్ అంతటా పొగ కమ్ముకోవడంతో నివాసితులు తీవ్ర భయాందోళనకు గురై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భవనం నుండి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ప్రభావితమైన ఫ్లాట్‌లలోని ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర





గృహోపకరణాలు పూర్తిగా కాలిబూడిదవడంతో కోట్ల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేపట్టారు. బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, రక్షణ ఏర్పాట్లపై నివాసితులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.



నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు అక్రమాలే: కొడాలి నాని

ఎన్నికల వేళ టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం

ఎన్నికల అక్రమాలపై కొడాలి నాని సంచలన వ్యాఖ్యలు.. టీడీపీకి కౌంటర్

దౌర్జన్యాలు, రిగ్గింగ్‌తోనే గెలుపు అంటూ వ్యాఖ్యలు

చంద్రబాబు ప్రభుత్వం దౌర్జన్యాలు, రిగ్గింగ్‌తో స్థానాలు దక్కించుకుంటోందని ఆరోపణ

నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు అక్రమాలు జరిగాయని మాజీ మంత్రి విమర్శ

వైసీపీ నేతలపైనా టీడీపీ ఫిర్యాదులు.. ఎన్నికల సంఘానికి వీడియో ఆధారాలు

గుడివాడ, నవంబరు: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. ఎన్నికల నిర్వహణలో అధికార కూటమి అనుసరిస్తున్న విధానాలపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజాబలంతో కాకుండా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని ప్రత్యర్థులకు లేకుండా చేసేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తోందని కొడాలి నాని ఆరోపించారు. వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకోవడంతో పాటు వారిపై దాడులకు దిగుతున్నారని విమర్శించారు. పోలింగ్ సమయంలోనూ అక్రమ పద్ధతులకు పాల్పడి విజయాలు సాధించినట్లు ప్రకటించుకుంటున్నారని అన్నారు. రాయలసీమ నుంచి పల్నాడు వరకు వైసీపీకి పట్టున్న ప్రాంతాల్లో పలు మున్సిపాలిటీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను బలవంతపు ఏకగ్రీవాల ద్వారా సొంతం చేసుకున్నారని ఆరోపించారు.కోస్తా జిల్లాల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు, మద్యాన్ని పెద్దఎత్తున వినియోగించారని కొడాలి నాని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థను తమకు అనుకూలంగా ఉపయోగించుకుని ఎన్నికల ప్రక్రియలో లబ్ధి పొందారని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు కంటే అధికార బలానికే ప్రాధాన్యం ఇస్తున్నారని చంద్రబాబు ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఇదిలా ఉంటే, కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను టీడీపీ నేతలు తోసిపుచ్చుతున్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ కార్యకర్తలే కొన్ని ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కడప, పల్నాడు జిల్లాల్లో చోటుచేసుకుంటున్న ఘటనలపై టీడీపీ నేత వర్ల రామయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ శ్రేణుల వ్యవహారాలకు సంబంధించినవిగా పేర్కొంటూ కొన్ని వీడియోలను కూడా కమిషన్‌కు అందజేసింది. ఈ పరిణామాలతో పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకవైపు అధికార పార్టీపై వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తుండగా, మరోవైపు ప్రతిపక్ష కార్యకర్తల తీరుపై టీడీపీ ఫిర్యాదులు చేస్తోంది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల వేళ రెండు పార్టీల మధ్య రాజకీయ విమర్శలు మరింత వేడెక్కుతున్నాయి.

అమీన్‌పూర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభించిన సీపీ డాక్టర్ ఎం. రమేష్

రూ.60 లక్షలతో 153 కెమెరాల ఏర్పాటు

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 19: నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టీజీఐఐసీ, ప్రైవేటు వ్యక్తుల సహకారంతో సుమారు రూ.60 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 153 సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నేరం జరిగిన వెంటనే నిందితుల కదలికలను గుర్తించడంతో పాటు వారి ఆచూకీ తెలుసుకునేందుకు కెమెరాల ఫుటేజీ కీలక ఆధారంగా నిలుస్తుందన్నారు. నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి కాలనీ, నివాస ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు.కార్యక్రమంలో గౌరవ అతిథులుగా శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఆర్‌సీ పురం ఏసీపీ సీహెచ్. శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.





అమీన్‌పూర్ సీఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పిల్లల భద్రత, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు స్పందించి సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను పోలీసులు ఘనంగా సన్మానించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

నాగోల్‌లో బైక్‌పై కూలిన చెట్టు.. పెళ్లయిన నెలకే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి

హైదరాబాద్ నాగోల్‌లో బైక్‌పై వెళ్తున్న టెక్కీపై ఎండుచెట్టు కూలిన వైనం

తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన యువకుడు

మృతుడు కోనసీమ జిల్లా రాజోలు వాసి వి. సాయికుమార్‌గా గుర్తింపు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్ నగరంలో పెను విషాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన ఉన్న ఎండుచెట్టు ఒక్కసారిగా విరిగిపడటంతో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వివాహమైన నెల రోజులకే ఆ యువకుడు దుర్మరణం పాలవ్వడంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలుకు చెందిన వి. సాయికుమార్ (29) ఇన్ఫోసిస్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగ నిమిత్తం నాగోల్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్న ఆయన, బుధవారం మధ్యాహ్నం తన బంధువుతో కలిసి ద్విచక్ర వాహనంపై గౌరెల్లి వైపు వెళు న్నారు.మార్గమధ్యంలో కుంట్లూరు పరిధిలోని జాన్సన్ స్కూల్, రాజీవ్ గృహకల్ప సమీపానికి చేరుకోగానే, రోడ్డు పక్కన ఉన్న భారీ ఎండుచెట్టు ఒక్కసారిగా వారిపై కూలింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న సాయికుమార్ తలకు తీవ్ర గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన వెనుక కూర్చున్న బంధువు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.సమాచారం అందుకున్న నాగోల్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

GHMC GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
hmda Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.